క్లుప్తంగా

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వాణి

ఒంగోలు రూరల్: అందరికీ కార్పొరేట్ వైద్య సౌకర్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కరవది పీహెచ్‌సీ సీనియర్ డాక్టర్ ఎస్.వాణి అన్నారు. దశరాజుపల్లెలోని ఎస్సీ కాలనీలో ఫ్యామిలీ హెల్త్ క్లినిక్‌ను సర్పంచ్ శ్రీలక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ వాణి మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పురోగతిని బట్టి ఉచితంగా మందు లిస్తామన్నారు. సర్పంచ్ శ్రీలక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్థానిక ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస రావు, మాధవి, ఎంపీఈహెచ్‌వో కృష్ణారెడ్డి, 104 సిబ్బంది శ్రీనివాసరావు, డీఏవో జ్యోతి, సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు



వలంటీర్లకు నియామక పత్రాలు అందిస్తున్న యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి: చీమకుర్తి మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్లకు ఎంపిక చేసిన నూతన వలంటీర్లకు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం నియామక పత్రాలను అందించారు. దేవరపాలెంలో ఇద్దరికి, మంచి కలపాడు, బూదవాడ, తొర్రగుడిపాడులో ఒక్కొక్కరి చొప్పున వలంటీర్లను ఎంపిక చేశారు. బొడ్డు కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీనారాయణ, పెరికల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

3న నూతన కార్యవర్గం ఎన్నిక



సత్యనారాయణ

ఒంగోలు మెట్రో: సీవీఎన్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఒంగోలు సీవీఎన్ రీడింగ్ రూం క్లబ్ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 3వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు క్లబ్ కార్యదర్శి మొగిలిపువ్వు సత్యనారాయణ బాబు తెలిపారు. గురువారం సాయంత్రం క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశానికి క్లబ్‌కు నూతన కార్యవర్గ ఎన్నిక తేదీ, విధివిధానాల ఖరారుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ కార్యవర్గ సహచరులు, క్లబ్ సభ్యులు, దాతల సహకారంతో సీవీఎన్ రీడింగ్ రూంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశామన్నారు. తమ సలహాలు, సూచనలు అందజేయాల్సిందిగా కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

మార్కాపురం రూరల్: విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఎంఈఓలు రాందాస్‌నాయక్, శ్రీనివాసులు సూచించారు. ఒంగోలు సమగ్ర శిక్ష సరఫరా చేసిన ట్యాబ్‌లను ఉపాధ్యాయులకు గురువారం అందించారు. రోజూ ట్యాబ్‌లను విద్యార్థులు తెచ్చుకునేలా చూడాలన్నారు.

గ్రామీణ విత్తన పథకంపై అవగాహన

గిద్దలూరు రూరల్: గ్రామీణ విత్తన పథకంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంజీవరాయుడుపేట, ఓబులాపురం గ్రామాల్లోని రైతులకు గురువారం గ్రామీణ విత్తన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పాల్గొన్న దంపతులు



సత్యసాయి బాబా మందిరంలో సామూహిక వ్రత పూజలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు మెట్రో: స్థానిక కేశవస్వామిపేటలో వేంచేసి ఉన్న ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఉప ఆలయంగా వెలసిన సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద కార్తీక శుద్ధ ఏకాదశి పండగ సందర్భంగా గురువారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. చైర్మన్ ఈదుపల్లి గురునాథ రావు, కార్యనిర్వహణాధికారి డి. రజని కుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, శ్రీ సత్యనారాయణ స్వామి సేవాసమితి సభ్యులు మువ్వల సుబ్బారాయుడు చుండూరి శ్రీమన్నారాయణ తదితరులు, దేవస్థాన సిబ్బంది పర్యవేక్షించారు. ఆలయ అర్చక స్వాములు నాగార్జునదేవ్, శ్రీధరాచార్యులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి భక్తులకు వేద ఆశీర్వచనం చేశారు. గోవిందమాల భక్త బృందం వారు అన్న ప్రసాదాలు అందించారు.

అలాగే స్థానిక మంగమూరు రోడ్డులోని జెడ్పీ కాలనీలోని సత్యసాయి బాబా మందిరంలో సత్య సాయి నిర్వాహకులు కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్య సాయి జయంతి మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. మందిర నిర్వాహకులు కోడెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్య సాయి జయంతికి మందిరంలో 200 మంది దంపతులు సామూహిక రమా వసుంధర సమేత శ్రీ సత్యనారాయణ వ్రతా పూజలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.

హాస్టల్ నీటి సమస్యకు పరిష్కారం



విద్యుత్ మోటార్‌ను బహూకరిస్తున్న బంగారయ్య

కొత్తపట్నం: విద్యార్థుల దాహార్తి తీర్చిన దాతలకు హాస్టల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వార్డెన్ అరుణకుమారి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపట్నంలో సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహంలో 110 మంది విద్యార్థులున్నారు. రెండు నెలలు నుంచి బోరు పూడిపోయి నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. అరుణకుమారి ప్రోత్సాహంతో కొత్త బోరు వేయించారు. అది కొంత కాలం పనిచేసి తర్వాత పాడైంది. విద్యుత్ మోటార్ కూడా చెడిపోయింది. దీనితో నీటి కోసం ఇబ్బంది పడుతున్న తరుణంలో బయట నుంచి ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి నీరు వాడేవారు. చివరకు సమస్యను ఎంపీడీఓ దృష్టికి తీసికెళ్లారు. ఈక్రమంలో సింగరాయకొండలో ఉన్న జీవీఆర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్ని బంగారయ్య స్పందించి ఫ్యాక్టరీ మేనేజర్‌తో మాట్లాడటంతో ఆయన స్పందించి రూ.50 వేలు బహూకరించారు. సబ్‌మెరిసిబుల్ మోటారు, బోరు నుంచి హాస్టల్ దాకా పైపు లైన్లు కొనుగోలు చేసి సమస్యకు పరిష్కారం చూపారు. పిన్ని బంగారయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, చాపల చిరంజీవి, సోమరాజు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా జగనన్నే మళ్లీ రావాలి



ఏడుగుండ్లపాడులో పట్టికను ఆవిష్కరించిన ఎంపీపీ వాకా అరుణ కోటి రెడ్డి, నాయకులు



చీమకుర్తి: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

మద్దిపాడు: జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు కావాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏడుగుండ్లపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తాను మేలు చేసి ఉంటేనే ఓటు వేయండని జగన్‌మోహన్ రెడ్డిలా అడుగుతున్న నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాలకు పథకాలు ఏర్పాటు చేసి వారి ఉన్నతికి పాటుపడుతున్న వ్యక్తి జగన్ అన్నారు. పలు స్కీమ్‌ల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రిని మరలా మరో మారు గెలిపించుకుందామన్నారు. చంద్రబాబు జగనన్న పెట్టిన పథకాలను కాపీ కొట్టి అమ్మకు వందనం అంటున్నాడని చివరకు పంగనామాలు పెట్టే పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వం స్కీముల విషయం పట్టించుకోకుండా స్కామ్‌లు చేసుకుని వారి బొక్కసాలు నింపుకున్నారని విమర్శించారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, మండల జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, వెంకటరెడ్డి, పైనం ప్రభాకర్, బొమ్మల రామాంజనేయులు, పల్లంరెడ్డి బాలాంజనేయరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, గుడ్డపాతల రవి, కె. క్రాంతికుమార్, కన్వీనర్‌లు జి. శ్యామ్‌కుమార్, మార్నేని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం చంద్రపాడు గ్రామంలో ఇప్పటి వరకు రూ.23 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అందాయని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చంద్రపాడు గ్రామంలో నిర్వహించిన వైఏపీ నీడ్ జగన్ కార్యక్రమానికి ఎంపీపీ హాజరయ్యారు. సంక్షేమ పథకాలను నిరంతరం పేద ప్రజలకు అందాలంటే తిరిగి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామన్నారు. అనంతరం పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము ఏలియా, ఎంపీటీసీ వారా అంజిరెడ్డి, స్థానిక నాయకులు వాకా సంజీవ రెడ్డి, సుబ్బారెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

తాళ్లూరు (ముండ్లమూరు): భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తహసీల్దార్ కేవీ ప్రసాద్‌కు దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ప్రతినిధులు గురువారం వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడి అన్ని వర్గాల వారి ప్రయోజనాలే లక్ష్యంగా రూపొందించబడినందున దాని ఔనత్యాన్ని ప్రజలకు చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుతో ఈ నెల 26న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ జిల్లా కార్యదర్శి దార్ల కోటేశ్వరరావు, ఏరియా కో ఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు ఉన్నారు.

రాజగోపురాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఎమ్మెల్యే కేపీ సమక్షంలో విరాళం అందిస్తున్న రంగయ్య

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి రాజగోపురాల నిర్మాణానికి రూ.1,01,116 విరాళాన్ని వాసవీ విద్యానికేతన్ కరస్పాండెంట్ కందెపు రంగయ్య దంపతులు గురువారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఆలయ చైర్మన్ కేశవరావు మాట్లాడుతూ.. చరిత్ర ప్రసిద్ధి గాంచిన లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నాలుగు రాజగోపుర ప్రాకారాల నిర్మాణానికి దాతలు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, గురువర్ధన్, ప్రధాన అర్చకుడు అప్పనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

3న రెడ్డి సంఘ కార్తీక వనభోజనాలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న కార్తీక వనభోజన మహోత్సవాన్ని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్ద ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆయన నివాసంలో గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. మార్కాపురం నియోజకవర్గంలోని రెడ్డి సోదరులందరూ హాజరుకావాలని సుబ్బారెడ్డి కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. సంఘ నాయకులు కేవీ నరసింహారెడ్డి, టి.వెంకటరామిరెడ్డి, కె.బలరామిరెడ్డి, సి.నరసింహారెడ్డి, కె.లక్ష్మీరెడ్డి, డి.వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ రామిరెడ్డి, కాశిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురోహితుల ప్రత్యేక పూజలు



మహన్యాసం చెబుతున్న పురోహితులు

కురిచేడు: మండల పురోహిత సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా స్థానిక శ్రీజ్ఞానప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. విశ్వనాథశాస్త్రి, ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావులు వారిచేత శ్రీ కాళహస్తీశ్వరునికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, మహిళల చేత విశేష కుంకుమార్చనలు చేయించారు. నవగ్రహ పూజ, ఆంజనేయస్వామి పూజ చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నదానం నిర్వహించారు. పురోహిత సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదువుకోవాలి

బేస్తవారిపేట: విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడాలని హెచ్‌ఎం కర్నాటి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో కేరీర్ గైడెన్స్ డే సందర్భంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పాఠశాల దశలోనే ఉన్నత ఆశయాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. ఆశయ సాధనకు నిరంతరం శ్రమించాలని తెలిపారు. విద్యార్థినులతో తమకు ఇష్టమైన వివిధ వృత్తులకు సంబంధించిన వేషధారణలు వేయించారు. భవిష్యత్‌లో ఎంపిక చేసుకున్న వృత్తిలోకి చేరేందుకు మార్గాలపై అవగాహన కల్పించారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

దొనకొండ: స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రాజశేఖర్, ఎన్నికల అధికారి డి.వెంకటరెడ్డి సమక్షంలో నూతన మండల శాఖ ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి వెంకటరెడ్డి నూతనకమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ అధ్యక్షులు ఏ.ప్రభుదాసు, అధ్యక్షులు ఎం.వెంకటరెడ్డి, సహా అధ్యక్షులు బి.సత్యనారాయణ, సహా అధ్యక్షురాలు కె.లత, ప్రధాన కార్యదర్శి ఈ.రోశయ్య, కోశాధికారి బి.అంజినాయక్, మండల మహిళా కార్యదర్శి ఆర్.స్వప్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చెట్టును ఢీకొట్టిన టిప్పర్

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద టిప్పర్ చెట్టును ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న కోడిగ చినబాలకు గాయాలయ్యాయి. బుధవారం రాత్రి మండలంలోని రెడ్డి నగర్ నుంచి టిప్పర్ అద్దంకి వైపు వెళ్తుండగా మార్గంమధ్యలో దర్శి–అద్దంకి ప్రధాన రహదారిలో ఉల్లగల్లు వద్ద చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నాడు. క్లీనర్ చినబాలకు గాయాలు కావడంతో ఒంగోలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

క్రీడాకారులకు అభినందనలు

కొనకనమిట్ల: అన్నమయ్య జిల్లా చిట్వేలు, కర్నూలులో ఇటీవల నిర్వహించిన అండర్–14, 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ, రగ్బీ పోటీల్లో గొట్లగట్టు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, పీడీ ఎం.బాలగురవయ్య మాట్లాడుతూ.. రగ్బీలో ఎం.సరిత, కాశీనవీన్ మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. కబడ్డీలో పి.నరహరి ప్రతిభ చాటి, డిసెంబర్‌లో చత్తీస్‌గఢ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పెద్దదోర్నాల: విద్యార్థులు నిబద్ధతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ మస్తాన్ నాయక్ కోరారు. మండల కేంద్రంలోని భ్రమరాంబ డిగ్రీ కళాశాల, వసంత జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ బట్టు రమణారెడ్డి, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ శామ్యేల్ జోబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రసాద్, దేవయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెంజిమెన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో తెగుళ్లు దూరం

పుల్లలచెరువు: సేంద్రియ ఎరువుల వాడకంతో తెగుళ్లను దూరం చేయవచ్చని ఉద్యానవనశాఖాధికారి ఆదిరెడ్డి అన్నారు. గురువారం పుల్లలచెరువులోని రైతులు సాగు చేసిన మిరప పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం మిరప తోటల్లో ఆకులు ముడతగా వస్తున్నాయని, రైతులు బొబ్బర తెగులు, కుచ్చుముడత అపోహలు పడి విపరీతంగా మందులు వాడుతున్నారని చెప్పారు. ముడత తామర పురుగు, వైరస్ వలన కాదని కేవలం సూక్ష్మపోషకాల లోపం వలన వస్తాయని తెలిపారు. రైతులతో పాటు సిబ్బంది నాయక్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.